# లవ్స్ కార్నర్

(గత సంచిక తరువాయి)

ప్రశాంతంగా నవ్వుతూ

"ఎవరమ్మా ఈ మధవుడు?" అడిగేడు.

"నా క్లాసుమేటు. నువ్వీవిషయంలో సహాయం చేస్తుంటే సహించలేను! తన్ని ఏం చేసినా పాపం లేదన్నయ్యా!

"ఏం చేయమంటావు?" చిరునవ్వుతో అడిగేడు.

"కాలేజీల్లోంచి తీసేశారు: అంది అక్కడికి శిక్షచాలదు అన్నట్టుగా. "రాణీ!" గంభీరంగా పిలిచేడు శంకర్.

రజనీరాణీ కంగారు పడింది.

"తొందర పడ్డావు రాణీ!"

"అన్నయ్యా!"

"అవునమ్మా! అతనే రాసినట్టు ఒప్పుకొన్నాడా?"

"......లేదు"

"మరి రుజువు లేకుండా ఒన్మిస్ చేయడానికి సాక్ష్యం ఏమిటి? ప్రేమలేఖ రాసిన వ్యక్తి ఎప్పుడు భయపడడు. నిజంగా అతనే రాసుంటే తప్పక ఒప్పుకొనేవాడు. అతను నిరపరాధి అయి వుంటాడు."

"స్ట్రైక్ చేయిస్తున్నాడన్నయ్యా! నా కెంత అవమానమో చూడు", రజనీ కళ్ళలో నీరు అతన్ని కలవర పెట్టలేదు. తాపీగా అన్నారు

సిమితంగా ఆలోచించు ఆడదానికి చదువులేకపోయినా పర్వాలేదు. మగవాడి భవిష్యత్తు కేవలం విద్య మీద ఆధారం. అతనిమీద ఆశలు పెట్టుకొన్న ఎంతమంది కన్నీటికి కారకురాలివయ్యావో ఆలోచించు ఒకవేళ అతనే రాశినా—అదీనీవనే దానివి అతనికి కనబడకుంటే ఈ సాహసం చెయ్యకపోను. దానికి కారణం నీ అందం. ఆడపిల్లలు ఇంతచిన్న విషయాలు పట్టించుకుంటే కాలెజీ చదువులు కష్టం తల్లీ! కాలేజీల్లో చదువుకొనే ఆడపిల్లలకివి పరిపాటు తేలిగ్గా తీసుకోవాలి. నీకు తెలుసునా? మీ వదిన జయలక్ష్మి ఒకప్పుడు నామీద కూడా ఇలాగే రిపోర్టు చేసింది.

అయితే ఆయని ప్రేమించడంచేత ఎవ్వరేమనుకున్నా భయపడలేదు. నిర్భయంగా చెప్పాను నాళ్ళన్నయ్య అడిగినప్పుడు." అన్నాడు.

## శ్రీ చందు సోంబాబు

"అయితే ప్రేమ లేఖలు రాయడం తప్పులేదా?" అడిగింది ఉక్రోషంగా రజని.

"ముమ్మాటికీ కాదు లేఖ ద్వారా తమ అభిరుచుల్ని, భావాలని మమతలనీ తెలియజేస్తూ రాసుకునే ప్రేమ సందేశం అది. అది నేరం కాదు." అన్నాడు సిగరట్టు వెలిగించి భవానీ శంకర్.

"అయితే తప్పంతా నాదే కానీ అతనిదేమీ లేదన్నమాట" రజని కళ్ళలో నీరు నిలిచింది

"అదికాదమ్మా! మానవులు జీవితంలో ఎన్నో అపరాధాలు చేస్తుంటారు. అవి మానవ నైజం—బలహీనత. అయితే అది పొరపాటు అని తెలుసుకోగానే పరితాపం చెందుతారు. ఆడ పిల్లని ఓ ఇంటికి సాగనంపక తప్పదు నిజంగా మాధవుడునిన్ను ప్రేమించి పెళ్ళి చేసుకుంటానంటే తప్పేం కాదు. మన కిష్టంలేక పోతే ఆ విషయం మెల్లగా చెప్పొచును. కానీ నువ్వు పొరపాటు చేశావమ్మా. ఇప్పటికీ మించిపోయిందిలేదు. నీ రిపోర్టును విత్ డ్రా చెయ్యి. కావాలంటే నీకు తోడు వస్తాను" అన్నాడు శంకర్.

"నా కళ్ళు తెరిపించావన్నయ్యా?" అంటు రజని శంకర్ గుండెలమీద వాలిపోయింది.

* * *

రజని గుండె వేగంగా కొట్టుకొంటుంది. కాలేజి గేటు దగ్గర స్టూడెంట్లు గుంపులుగా వున్నారు. ఎవ్వరూ లోపల కెళ్ళడంలేదు. ఆడ పిల్లల్నికూడా ఆపేశారు. రజని శోభ దగ్గర ఆగిపోయింది

"శోభా! నువ్వు గేటు దగ్గరా రావూ!" అడిగింది. "పద" అంది శోభ.

శోభతో పాటుగా గేటుదగ్గర కొచ్చింది రజని. వాళ్ళిద్దర్నీ ఎవ్వరూ ఆపలేదు. గేటు దగ్గర ఆగి "మాధవరావుగార్ని పిలువు శోభా!" అంది శోభ ఆశ్చర్యపోయింది. గోడ వారగా నిలబడున్న మాధవుణ్ణి పిలిచింది శోభ. "లోపలకు రండి" అంది ముక్తసరిగా రజని.

మేడమెట్ల దగ్గర నిలబడి మాధవుడి కళ్ళలోకి చూడలేక తలదించుకొని అంది.

"మాధవరావుగారూ! తొందర పడ్డాను. నన్ను క్షమించండి" అంది.

మాధవుడి పెదవుల మీద చిరునవ్వు లాస్యం చేసింది.

"నామీద దయతో మాత్రం మీ రిపోర్టు విత్ డ్రా చేయనవసరం లేదు.


మనుషుల్ని ఏ విధంగా దార్లోకి తీసుకు రావాలో మాకు తెలుసు.

ఆఫ్ట్రాల్ ఒక ఆడపిల్ల మాటమీద టీ సీ లిచ్చే ఆకతాయి ప్రిన్సిపాలు మగతనం...అన్నీ చూస్తాను అన్నాడు మాధవుడు.

"లేదు ..లేదు...నా తొందరపాటు తెలుసుకున్నాను. అందుకే."

"హా...సరే...లెటర్ నేను రాయనట్టు

(మిగతా 17వ పేజీలో)



## లవ్స్ కార్నర్

(4వ పేజీ తరువాయి)

మీకు నమ్మకం ఏమిటి!"

"........... ......"

"కంగారవసరం లేదు. నేను రాయలేదు రాసినదెవరో తెలుసుకున్నాను ఆఫ్ కోర్స్ మీకు చెప్పనుకోండి ఆ పేరు"

"బ్రదర్ మీరు రజనీని ప్రేమించి ప్రైక్ కార్ ఆఫ్ చెయ్యండి" అందిశోభ.

"ఆల్ రైట్ సిస్టర్". అంటూ మాధవుడు అక్కడ్నుండి బయటకు నడిచాడు.

* * *

రజనీరాణిలో మార్పు చాలా వచ్చింది నెలరోజుల్లో

ఆ రోజు కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ జరుగుతున్నాయి. రజనీ మాధవుడికి ఓ కవరిచ్చి "ఇది చదువు కోండి." అంది.

మాధవుడు కవరుచింపి చదువుకొన్నాడు.

ప్రియ మాధవ్,

గతాన్ని మరచిపోండి నేనుమిమ్మల్ని ప్రేమిస్తున్నాను ఇంతకాలం ప్రేమకున్న విలువని గ్రహించలేక పోయాను. అందుకు సిగ్గుపడు తున్నాను. నన్ను క్షమించండి, నా ప్రేమను మీరుకాదనరు. ఆ సంగతి రాణికి బాగా తెలుసు. మీ జాబు కోసంచూస్తూ

రాణి

మాధవుడు సన్నగా నవ్వుకొన్నాడు. మెల్లగా వెలుగు కొన్న బర్నర్ దగ్గర కెళ్ళి ఆకాగితానికి నిప్పు అంటించాడు

"రజనీ నువ్వు అందమైన దానివి. కాదనను. కానీ ప్రేమంటె తెలీని పసి దానివి. ప్రేమించె అర్హత నీకులేదు అదంతే! ఎందుకని అడక్కు అడవిలో పువ్వుపూస్తుంది ఎవ్వరూ ఆఘ్రాణించకుండానే వాడిపోతుంది. దానికి తుమ్మెద విలువ తెలీదు. ప్రేమించేంత వరకునువ్వు ఎదగలేదు. ప్రేమనె కార్నర్ కు నువ్వింకా చెరుకోలేదు, చెరలేవు కూడ. ఇది నా శాపం నీకు. అంతే!" అనుకున్నాడుమాధవుడు మిస్ రజనీ రాణీ కళ్ళలో నీరు సుడులు తిరిగింది. ★


## ప్రకటన

కాకినాడ ప్రి॥ డి॥ మునసబు కోర్టులో

Os. 23 of 1959 IA 20 of 1696.
EP. 458 of 1967.

Between

బిక్కిన మునెయ్య వగైరాలు డి. హో.

Vs

మాక్ని వీర్రాజు జె. డి.

డిక్రీ హోల్డరకు జడ్జిమెంటు డెట్టరు వల్ల రావలసిన డిక్రి బాకీ వసూలు నిమిత్తం యీ క్రింద వివరించిన స్థిరాస్తులు ది 19-3-1968 తేదీ పగలు 11 గంటల నుంచి వేలం వేయబడును. కావలసినవారు యిస్తిహారు షరతుల ప్రకారం పాడుకోవచ్చును.

| | జిరాయితీ | పల్లం | పూరా | స.నెం. | య శె = హె | వాది కిమ్మతు | అమీనా కిమ్మతు |
|---|---|---|---|---|---|---|---|
| 1. | డిటో | డిటో | డిటో | 401/2 | 2-32 = 0.939 | రు 3000/- | రు 6960/- |
| 2. | డిటో | డిటో | డిటో | 402/3 | 1-24 = 0 402 | రు 1800/- | రు 3720/- |
| 3. | డిటో | డిటో | డిటో | 403/2 | 3-24 = 1 311 | రు 4800/- | రు 9720/- |
| 4 | డిటో | డిటో | డిటో | 402/1 | 2-29 = 0. 94 | రు 1850/- | రు 6870/- |
| 5. | డిటో | డిటో | డిటో | 848/1 | 0-43 = 0.174 | రు 100/- | రు 1290/- |

ప్రతివాది కోర్టువారి పేర వ్రాసి యిచ్చిన
రు 550/ హామీకి. లోబడి.

నానా ఫల వృక్షములు. యిజిమెంటు హక్కులు సహా

కాకినాడ
5-2-78

పోతుల సుబ్బారావు
అడ్వొకేటు

OICO PROCESS
COLOUR, HALFTONE LINE &
CINEMA SLIDES BLOCK MAKERS
4-4-242/1 Opp : BOMBAY LODGE
SULTAN BAZAR HYDERABAD - 1